
నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

సోమవారం 1 ఏప్రిల్ 2024

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలి

### మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు



వివరాలు 5లో

## గుప్త నిధుల కోసం తవ్వకాలు..!

### వ్యక్తులపై కేసు నమోదు



వివరాలు 8లో

## సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; సి-విజిల్ యాప్ ద్వారా ప్రజలు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఓటర్లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి - విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు.సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదు లపై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జి.పి.ఎస్. ఆన్ లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా లోకేషన్ నమోదు అవుతుందని, సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫోటోలు, వీడియోలు సి - విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు.ప్రజలు సి-విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేసి తమ దృష్టికి తీసుకుని రావాలని, అదే విధంగా 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదులు చేయ వచ్చని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదుల పై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యంగా ఉంచనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ప్రకటనలో తెలిపారు.

# ఎన్నికల ఉల్లంఘనపై... ఫిర్యాదుకు సి విజిల్ యాప్

### జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; బాధ్యత గల పౌరులుగా ఎన్నికలలో అక్రమాలు, ఉల్లంఘన పై ఫిర్యాదు చేయాలనుకుంటే సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటన లో తెలిపారు.ఎలక్షన్ కమిషన్ రూపొందించిన సి -విజిల్ ను మొబైల్ లోయాప్ లో గూగుల్ పే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని,మొబైల్ నందు నెంబర్ ద్వారా దానిలో రిజిస్టర్ చేసుకోవాలి, తదుపరి ఓటిపి వస్తుందని దానిని నమోదు చేస్తే సి -విజిల్ యాప్ సిద్ధమైనట్లే అని, దాని ద్వారా మీరు ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదు చేయొచ్చని ఎన్నికల అధికారి అన్నారు. ఎన్నికల నియమావళి కి భిన్నంగా ఉన్న దేనిపైన అయినఫిర్యాదు చేయొచ్చని సి- విజిల్ యాప్ ద్వారా ఎవరైనా డబ్బు పంపకాలు, ఉచితాలు, ఓటర్లనుప్రలోభ పెట్టిన,మద్యం సరఫరా చేసిన,నేరపూరిత చర్యలతో భయభ్రాంతులకు గురిచేసిన, లెక్కకు మించిన ఖర్చు చేసిన, మతపరమైన ప్రసంగాలు చేసిన, ఫిర్యాదులు తాజాగా ఫోటోలు తీసి మరియు వీడియోలు, ఆడియో రికార్డ్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని ఎక్కడైతే ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగిందో దానికి సంబంధించిన ఫోటో లేదా వీడియో, తీసి యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు.

100 నిమిషాల లోపే ఉల్లంఘన పై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.సి-విజిల్ యాప్ లో అప్లోడ్ చేసిన ఫిర్యాదు చేసిన ఐదు నిమిషాలలోపు జిల్లా ఎన్నికల అధికారి నియంత్రణలో గల మానిటరింగ్ సెల్ కు తెలుస్తుందని,తదుపరి ఐదు నిమిషాలలోపు క్షేత్ర పరిశీలన అధికారి అయిన ఎస్, ఎస్ టి ,ఎఫ్.ఎస్. టి బృందం విచారణ నిమిత్తం పంపబడుతుందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం 15 నిమిషాల్లో ఫిర్యాదులో తెలిపిన స్థలమునకు చేరుకొని క్షేత్ర విచారణ చేసి 30 నిమిషాలలో వివరాలు సేకరిస్తారు తమ నివేదికను సంబంధిత రిటర్నింగ్ అధికారికి నివేదిస్తారు. దానిపై రిటర్నింగ్ అధికారి 50 నిమిషాల్లో నివేదికను పరిశీలించి ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు సి విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్లను, గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. సి-విజిల్ లో ఫిర్యాదు చేసే వ్యక్తులు పక్కా ఆధారాలతో ఫిర్యాదు చేయాలని,తీరా ఆ ప్రదేశానికి చేరుకునే లోపు ఆధారాలు లేకుండా ఉండటం వలన సమయం వృధా చేయటం జరుగుతుందని , క్రితం లో ఇలాంటి పొరపాట్లు గమనించడం జరిగిందన్నారు. ఆధారాలు పక్కా రుజువులతో ఉన్నప్పుడే ఫిర్యాదులు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ తెలిపారు.

## పోచమ్మతల్లి వార్షికోత్సవ సంబురాలు



రాయికోడ్ మండల్ ఇందూరు గ్రామంలో నిర్వహించిన పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలలో ముఖ్య ముఖ్య అతిథులుగా రాయికోడ్ మండల్ బిజెపి అధ్యక్షుడు నాగరాజు ముదిరాజ్ రాయికోడ్ మండల్ కోశాధికారి శివకుమార్ ముదిరాజ్ కర్చల్ గ్రామ వాసుడు జి .మల్లేష్ గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు యూత్ సభ్యులు వీరారెడ్డి . కృష్ణ, కృష్ణ ప్రకాష్, రఘు, నిఖిల్, శివ ఇమ్రాన్, సతీష్, సంతోష్, సంగమేష్, సంగమేష్ ప్రసాద్, రాకేష్, బాబు, యాదయ్య, నాగేష్, మల్లేష్, సోము, నర్సింలు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సంగమేష్ పూజలు నిర్వహించారు తర్వాత కార్యక్రమంలో బోనాల వేడుకలు జరిపారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో వ్యాపారం చేస్తున్న ఇండిక్ ఇంటర్నేషనల్

# స్కూల్‌పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి



కొంపల్లి మేజర్ న్యూస్ : విద్యార్థుల భవిష్యత్తుతో వ్యాపారం చేస్తున్న ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్ పై ప్రభుత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని, లేనియెడల రానున్న రోజుల్లో ఏబీవీపీ తీవ్రంగా ఉద్యమిస్తుందని, ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్ వంటి బ్లాక్ మార్కెట్ స్కూల్స్ కు బుద్ధి చెప్తుందని ఏబీవీపీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ నగేష్ హెచ్చరించారు. ఆదివారం అఖిల భారతీయ విద్యార్థి పరిషద్ మేడ్చల్ జిల్లా కొంపల్లి నగర ఆధ్వర్యంలో పత్రిక విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ నగేష్ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టాని, ఫీజు నియంత్రణ చట్టాని ఉలంగించి ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. అక్రమంగా లక్షలకు లక్షలు ఫీజు వసూళ్లు చేస్తూ అన్యాయాన్ని ఎదిరించి ప్రశ్నించిన విద్యార్థి తల్లీదండ్రుల ఎదుటే ఫీజు చెల్లించలేదని కారణంతో విద్యార్థికి అక్రమంగా టిసి ఇచ్చింది ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్. దీనిపై స్పందించిన విద్య ఉన్నత అధికారి ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్ కు నోటీసులు జారీ చేయగా వాటిని పెడచెవిన పెట్టి నోటీసులకు వ్యతిరేకంగా విద్యా ఉన్నత అధికారులను అగౌరవ పరిచేలా వ్యవహరిస్తుంది ఇండిక్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం. అర్హత లేకున్నా సిబిఎస్ఈ పేరిట 8వ తరగతి వరకు అక్రమంగా విద్యని అందిస్తూ ఫీజుల దోపిడీతో తల్లీదండ్రులను మోసం చేస్తుందన్ని పేర్కొన్నారు. అక్రమంగా వుస్తకాలు అమ్మడమే కాకుండా యూనిఫామ్స్, ఐఐటీ పేరిట పెద విద్యార్థుల తల్లీదండ్రుల రక్తని తాగుతున్నారన్ని మండిపడ్డారు.

## చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం

**-మూడోసారి దేశానికి ప్రధాని మోడీయే -దేశానికి మోడీ పాలన శ్రీరామరక్ష -కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ప్రజలు నమ్మే స్థితిలో లేరు -400సీట్లతో దేశంలో మళ్లి బీజేపీదే అధికారం -బీజేపీ జిల్లా కార్యదర్శి జి.వెంకట్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 31) : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ జిల్లా కార్యదర్శి జి.వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్లలో విలేకరులతో మాట్లాడుతూ.... చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని, మూడవ సారి దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ అవుతారని ధీమా వ్యక్తం చేశారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఘనత బీజేపీకి, నరేంద్రమోడీకి దక్కిందన్నారు. ప్రపంచంలో ఐదో సంపన్న దేశంగా భారతదేశాన్ని ఉంచిన ఘనత ప్రధాని మోడీది అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు చరమగీతం పాడారన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటిల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కరెంట్ కోతలతో పాటు కరువు వచ్చిందన్నారు. దేశానికి నరేంద్రమోడీ పాలన శ్రీరామరక్ష అని, మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. దేశ రక్షణ, ప్రజల భద్రత విషయంలో మోడీ తీసుకున్న నిర్ణయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శమన్నారు. తెలంగాణను అప్పుడు కేసీఆర్ కుటుంబం దోచుకుంటే, ఇప్పుడు రాహుల్‌గాంధీ టీం దోచుకుంటుందని ఆరోపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లతో దేశంలో మళ్లి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# ఏసుక్రీస్తును ప్రతి ఒక్కరూ ఆరాధించాలి

- పరిశుద్ధ గ్రంథం బైబిల్ బతుకు బాటను నేర్పిస్తుంది
- కుర్మిద్ద ఎంబి కర్మెల్ చర్చ్ పాస్టర్ కె.దినాకర్
- కుర్మిద్దలో నిరాడంబరంగా ఈస్టర్ వేడుకలు



యాచారం మేజర్ న్యూస్ (, మార్చి 31 ) : ఏసుక్రీస్తును ప్రతి ఒక్కరూ ఆరాధించాలని పాస్టర్ కె.దినాకర్ అన్నారు. యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద ఎంబి కర్మెల్ ప్రార్ధన మందిరంలో ఈస్టర్ పండుగ సందర్భంగా స్థానిక సంఘ పాస్టర్ కె.దినాకర్ ఆధ్వర్యంలో ప్రార్ధనలతో, సంకీర్తనలతో చర్చ్ మారుమోగింది. ఆదివారం ఈస్టర్ పండుగను వురస్కరించుకొని ఉదయం తెల్లవారుజామునే సిలువ గుట్టకు వెళ్లి పాటలు, ప్రార్ధనలతో ఏసుక్రీస్తును ఆరాధించారు. అనంతరం సంఘ దేవాలయంలో సంఘస్థులు ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ కె. దినాకర్ మాట్లాడుతూ... మానవాళి పావుముల నిమిత్తం మరణించిన మూడవ రోజున మృాఎత్యుంజయుడై లేచిన రోజునే ఈస్టర్ వేడుకలు జరువుకుంటారని తెలిపారు. గుడ్ ఫ్రైడే రోజున ఏసుక్రీస్తు సిలువపై ప్రాణత్యాగం చేసి మూడవ రోజైన ఆదివారం వునరుత్థానుడై సజివుడుగా మృాఎత్యువును గెలిచి తిరిగి లేచాడని చెప్పారు. ఏసుక్రీస్తు మరణాన్ని గెలిచి తిరిగి లేచినందున వలన మానవాళి పాపముల నుండి వారిని విడిపించే రక్షకుడిగా ఉన్నాడన్నారు. ప్రేమ, సహనం శాంతిని పంచిన కరుణామయుడు ఏసుప్రభువు అని, ఆయన ప్రేమా స్వరూవుడని తెలిపారు. సమస్త మానవాళికి ఏసుక్రీస్తు సర్వలోక రక్షకుడని కొనియాడారు. సర్వమానవాళి మనుగడ కోసం ఏసుక్రీస్తును ఆదర్శంగా తీసుకొని ఏసుక్రీస్తు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలువునిచ్చారు. ఏసుక్రీస్తును ప్రతి ఒక్కరూ నమ్ముకొని యేసును ఆరాధించాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఏసు ప్రభువు చూపిన మార్గంలో నడుస్తూ ఇతరుల పట్ల క్షమాగుణం, పరోపకారం, ప్రేమ, దయ కలిగి ఉండాలన్నారు. ఏసుక్రీస్తు వునరుత్థానమే లోకానికి మహా గొప్ప దినం అన్నారు. పరిశుద్ధ గ్రంథం బైబిల్ బతుకు బాటను నేర్పిస్తుందన్నారు. పాపక్షమాపణ కోసమే ఏసుక్రీస్తు సిలువ మరణం పొందారని కొనియాడారు. సమాజంలో శాంతిని సౌభ్రాతృాఎత్వాన్ని నెలకొల్పేందుకు ఏసుక్రీస్తు అనుసరించిన నిన్ను వలే నీ పొరుగువాన్ని ప్రేమించు అనే బోధనలు మానవులంధరూ అనుసరించదగినవన్నారు. ఏసుక్రీస్తును సిలువకు వేసిన బటులను సైతం ఆయన క్షమించచాడని, ఆలాంటి త్యాగ మూర్తిని స్మరించుకోవడం శ్రేయస్సుకరం అన్నారు. ప్రతి రోజు బైబిల్ చదవడం ద్వారా సమాజంలో ఎలా బ్రతకాలో నేర్పిస్తుందన్నారు. అనంతరం ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సంఘంలో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ ఈస్టర్ వేడుకల్లో సంఘస్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ స్టేడియంలో దేవేందర్‌గౌడ్ పేరు




మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి31): నగరంలోని విశాఖ ఉప్పల్ క్రికెట్ స్టేడియంలోని గేట్‌కు మాజీ మంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్ ఉంది.తూళ్ల దేవేందర్‌గౌడ్ మేడ్చల్ అసెంబ్లీ నుండి టిడిపి నుండి వరసగా మూడు సార్లు గెలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హోం , సినిమాటోగ్రఫీ మంత్రిగా పనిచేశారు.2003లో స్టేడియం నిర్మాణ కోసం శంకుస్థాపన చేశారు.ఆయన చేసిన సేవలకు గుర్తుగా 5వ గేట్‌కు దేవేందర్‌గౌడ్ పేరు పెట్టారు.

## వ్యాపారులు ప్రతి ఒక్కరు ట్రేడ్ లైసెన్స్ తీసుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి : కమీషనర్ బి. సత్యనారాయణ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి 31): తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారులు అందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకొని మున్సిపాలిటీ అభివృాఎద్ధికి సహకరించాలని కమీషనర్ బి.సత్యనారాయణ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార లైసెన్స్ తీసుకోకుండా పలుమార్లు కార్యాలయ ఆదేశాలను బేఖాతరు చేస్తున్న పలువురు వ్యాపారులకు హెచ్చరిక నోటీసులు జారీ చేశామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పలు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు ట్రేడ్ లైసెన్సులను తీసుకొని మున్సిపాలిటీ అభివృాఎద్ధి కి పాటుపడాలని సూచించారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరమునకు ముందస్తుగా వ్యాపార లైసెన్సులు రెన్యువల్ చేసుకున్న పలువురు వ్యాపారులను కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,ఇ.ఇ హరీష్, భానుమతి, రోజా, కార్తీక్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## అచ్చంపేట, కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ సమావేశాన్ని విజయవంతం చేయండి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 31 )పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం నాగర్ కర్నూల్ రోడ్ ఏసిఆర్ గార్డెన్స్ అచ్చంపేటలో నిర్వహించనున్న అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల బూత్ లెవెల్ ఏజెంట్ శిక్షణ సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆమనగల్లు పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృాఎష్ణారావు, సిడబ్ల్యూసి ప్రత్యేక అహ్వానితులు చల్ల వంశీ చంద్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపి అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృాఎష్ణ, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విభాగం ఏఐసీసీ కోఆర్డినేటర్ కొప్పుల రాజు అయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు హాజరవుతున్నట్లు మానయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, జడ్పిటిసిలు, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బ్యాగరి కాపర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గాదే సత్తయ్య



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 31): తెలంగాణ మాల బ్యాగరి కాపర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కందుకూరు గ్రామానికి చెందిన గాదే సత్తయ్యను ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు చెన్నకేశవులు సమక్షంలో కమిటీ ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా గాదే మల్లేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాదే కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా చెన్నకేశవులు మాట్లాడుతూ...తెలంగాణ మాల బ్యాగరులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి పెన్షన్లు అందజేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ హెల్త్ కార్డులను అందజేయాలని, ప్రమాదంలో చనిపోయిన వారికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. తక్షణ దహన సంస్కారాలకు మండల రెవెన్యూ అధికారి ద్వారా 20 వేలు అందజేయాలని, ప్రతి కాటి కాపరికి 25 వేతనం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో వివిధ జిల్లాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి

## ఏస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి ప్రశాంత్

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : డిగ్రీ, పీజీ కాలేజీలకు రూ.750 కోట్లు చెల్లిస్తామని టోకెన్లు ఇచ్చినా ఇంకా డబ్బులెందుకు ఇవ్వలేదు ,వసతి గృహాలకు కేటాయించిన మెస్ బిల్లుల బడ్జెట్ను , ఈ కుబేర్ నుండి కూడా విడుదల చేయలేదని వాటిని తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయకార్యదర్శి దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజున జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 31 వరకు టోకెన్ల గడువు ముగుస్తోందనీ అ కాలేజీల, వసతి గృహాలకు సరుకులు సరఫరా చేసిన వారి పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకోనీ ఇచ్చిన టోకెన్లకు డబ్బులు మంజూరు చేయాలని అన్నారు. రాష్ట్రంలోని వసతి గృహాలకు బడ్జెట్ రాక, అలాగే ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ రాక ,డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కళాశాలల పరిస్థితి దుర్భరంగా మారిందనీ,దీనికి ప్రధాన కారణం ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే అని,బీఆర్ఎస్ పాలనలో ఎన్నడూ ఫీజురీయంబర్స్ మెంట్ నిధులను సక్రమంగా కాలేజీలకు చెల్లించలేదన్నారు. డైట్ బిల్స్ ఇవ్వలేదు, నాటి ప్రభుత్వ నిర్వాకంవల్ల అటు కాలేజీ యాజమాన్యాలు, వసతి గృహ టెండర్ దారులు,ఇటు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారనీ తెలిపారు.గత మూడేళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు చెల్లించకపోవడంతో దాదాపు రూ.7,800 కోట్ల బకాయిలు పేరుకుపోయాయనీ అన్నారు. అధ్యాపకులు, సిబ్బంది జీతభత్యాలు, కళాశాల భవన అద్దె, మెయింటెనెన్స్ ఛార్జీలు చెల్లించలేక గత మూడేళ్లలో వందలాది కాలేజీలు మూతపడ్డాయనీ అన్నారు. గత ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల్లో దాదాపు రూ.750 కోట్లు డిగ్రీ, పీజీ కళాశాలలకు మార్చి నెలాఖరు నాటికి చెల్లిస్తామని పేర్కొంటూ టోకెన్లు జారీ చేసిందనీ, మెస్ బిల్స్ కూడా విడుదలకు కూడా టోకెన్స్ ఇచ్చారాని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని, ఇప్పటి వరకు నయా పైసా చెల్లించలేదన్నారు. (ఈనెల 31నాటికి) టోకెన్ల గడువు ముగుస్తోందనీ.కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ద్రుష్టికి ఈ అంశాన్ని అనేక రూపల్లో తీసుకెళ్లినా ఇప్పటి వరకు స్పందన లేకపోవడం బాధాకరమని అన్నారు. విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొస్తామని, ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులను సక్రమంగా చెల్లించడంతోపాటు మరింత మెరుగ్గా అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వందరోజులైనా ఫీజు రీయంబర్స్ మెంట్, మెస్ బిల్లుల నిధులకు సంబంధించి నయాపైసా చెల్లించలేదని అవేదన వ్యక్తం చేశారు. సర్కార్ నిర్వాకంవల్ల ముఖ్యంగా సిబ్బంది జీతభత్యాలు,




కళాశాలల అద్దెలు, మెయింటెనెన్స్ ఛార్జీల కోసం ఆయా కళాశాలల యాజమాన్యాలు, వసతి గృహ సరుకుల సరఫరా 4 టెండర్ దారులు,తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టేలేక ఇబ్బంది పడుతున్నారనీ, కళాశాలల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలంటూ విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నాయని అన్నారు. టెండర్ దారులు వసతిగా సంక్షేమ అధికారులను డబ్బులు చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారని , వారి బంగారం తాకట్టు పెట్టి వసతి గృహ సంక్షేమ అధికారులు పరీక్షల సమయంలో విద్యార్థుల్లో ఆకలి తీర్చారాని అయినా ప్రభుత్వం మేస్ బిల్లులు చెల్లించడం లేదని అన్నారు, స్కాలర్షిప్ల మీద ఆయా కాలేజీల్లో చదివే విద్యార్థులంతా నిరుపేదలే కావడంతో ఫీజులు చెల్లించలేక మధ్యలోనే చదువు మానేస్తున్నారనీ,అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని మండి పడ్డారు.గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను పరిశీలిస్తే? ప్రైవేటు కాలేజీలను చంపేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కన్పిస్తోందన్నారు. సంక్షేమ రంగాన్ని మూసి వేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు కనబడుతుందని , పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసి రోడ్డున పడేసే పరిస్థితులు తలెత్తుతున్నాయనీ అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై తక్షణమే జోక్యం చేసుకోవాలనీ, నిధుల విడుదల కోసం ప్రభుత్వం జారీ చేసిన టోకెన్లకు సంబంధించి నిధులను చెల్లించాలని .,దీంతోపాటు నిర్దిష్ట గడువులోగా ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలన్నీ చెల్లించడంతోపాటు ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లింపుల విషయంలో మరింత మెరుగైన విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అరవింద్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ జిల్లా సహాయ కార్యదర్శి చెప్యాల సంతోష్ నాయకులు భాను హరీష్ తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏ,పి,ఎం.



మద్దూర్/దూళ్మిట్ట, మేజర్ న్యూస్ : మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఏ.పీ.ఎం బాబురావు ప్రారంభించారు. సందర్భంగా ఏ,పి,ఎం బాబురావు మాట్లాడుతూ గ్రామంలో ఐ కెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని అరబోసి కేంద్రానికి తీసుకురావాలని రైతులకు సూచించారు. దళారులను ఆశ్రయించి ఎవరు మోసపోకూడదని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరకు రైతులు వరి ధాన్యాన్ని విక్రయించి లాభాలు అర్జించాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఐకెపి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వివో అధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, సిసి మహేందర్, మహిళా సంఘం సభ్యురాలు వెంకటవ్వ, హమాలీ కార్మికులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు



మునిపల్లి : ఈస్టర్ పండుగను పురస్కరించుకుని మండల కేంద్రమైనమునిపల్లితోపాటు ఆయా గ్రామాల్లోని చర్చిల్లో తెల్లవారుజామున నుండే ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే రోజున సిలువపై అపుసులు బాసిన యేసు మూడో రోజు సమాధుల నుండి భక్తులకు దర్శనమిస్తారు. క్రీస్తు పునరుత్థానం చేసిన మహోన్నత రోజు ఈస్టర్ అని, క్రైస్తవులు పునరుత్థాన శక్తితో అధ్యాత్మికంగా పునీతులు కావాలని క్రైస్తవ మత పెద్దలు తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున నుండే సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిలో ఏసు ప్రభు కోసం ప్రత్యేక పాటలు ఆలపించారు. మండలంలో పలు చర్చిలు క్రైస్తవులతో సందడిగా కనిపించాయి.

## జిల్లా కార్యాలయాన్ని సందర్శించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండం మోహన్ రెడ్డి

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో గల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సిద్దిపేట జిల్లా కార్యాలయాన్ని ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షడు గుండం మోహన్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భముగా జిల్లా అధ్యకుడు అమ్మన చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండం మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత నాల్గు సంవత్సరాలుగా అనేక రకాల బకాయిలు రాక విశ్రాంత ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వెంటనే అన్నిరకాల బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రోజురోజుకీ అగ్గి మండుతున్న నిత్యావసర సరుకుల ధరలు, విశ్రాంత ఉద్యోగుల నిత్య జీవితంలో అనేక రకాల సమస్యలను సృష్టిస్తున్నాయి అని,వెంటనే బకాయి పడ్డ నాల్గు విడుతల కరువుభత్య బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశ్రాంత ఉద్యోగులకు అన్ని రకాల వ్యాధులకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వెంటనే పెన్షనర్ల హెల్త్ ట్రస్టు ఎర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అశాయంగా చేస్తున్న కమ్యూటేషన్ వాల్యూ ఆఫ్ పెన్షన్ రికవరీని పన్నెండు సంవత్సరాలకు పరిమితం చేయాలన్నారు.జనవరి 2010 ముందు పదవీ విరమణ పొందిన వారికి జరిగిన న్యాయం తర్వాత ఉద్యోగ విరమణ పొందిన అందరికీ వర్తింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఒక రూపాయి కామ్యూట్ చెస్తే అనాడు సుమారు 125రూపాయలు చెల్లించి,దానిని 15సంవత్సారాలు రికవరీ చేశారని,



తర్వాత ఉద్యోగ విరమణ పొందిన వారికి ఒక రూపాయి కమ్యూటేషన్ చేస్తే సుమారు 101 రూపాయలను చేయించి 15ఏసీళ్ల పాటు రికవరీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు.వెంటనే.సి.వి.పి. రికవరీ కాలాన్ని 12 సంవత్సరాలకే కుదించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసలే బకాయిల కోసం విశ్రాంత ఉద్యోగులు ఎదిరి చూస్తున్న తరుణంలో ఈ రోజు మరింత మంది విశ్రాంత ఉద్యోగులూ అందులో కలుస్తున్నరని , ఈ కుబెర్ తో సంబందం లేకుండా అన్నిరకాల బకాయిలను నగదు రూపంలో చెల్లించే ఏర్పాట్లు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సిద్దిపేట జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి అర్.రాజి రెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి బాలయ్య, నంగునూర్ మండల శాఖ.అధ్యక్షుడు ఏ .భూం రెడ్డి, సిద్దిపేట మండల కార్యదర్శి రామస్వామి తది
తరులు మాట్లాడారు.

## విద్యార్థిని పై అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడుపై చర్యలు తీసుకోవాలి

## ఏ ఐపిఎస్‌యూ డిమాండ్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పదోతరగతి విద్యార్థులపై అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు చంద్ర భాను పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సంద్భంగా ఏ ఐ పి ఎస్ యూ జిల్లా ఇంఛార్జి అప్పాల కృష్ణ మాట్లాడుతూ అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రభుత్వ టీచర్ల పైన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.ఈ విషయంలో సదరు బాధిత విద్యార్థినులతో పాటు సి ఎస్ సూపరిండెంట్ మండల విద్యాధికారి కూడా ఉపాధ్యాయునిదే తప్పు అని నిర్ధారించడం దారుణమని మండి పడ్డారు.గతంలో నంగునూర్ పాఠశాలలో కూడా ఇలాంటి సంఘటన జరిగిన కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కావున వెంటనే వారిపైన కూడా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కలకుంట్ల హరీష్ రాజు వంశీ బన్నీ నాగేష్ నరేష్ పాల్గొన్నారు.

# బిజెపి కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు

## 100 కోట్లతో పివిఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తా
## మెదక్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి





రామాయంపేట సూర్య మేజర్ న్యూస్ : మెదక్ పార్లమెంటు సభ్యునిగా తనని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బి ఆర్ ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామ్ రెడ్డి అన్నారు. ఆదివారం రామయంపేట పట్టణంలోని మధుర గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సన్నాహక సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఆయన పేర్కొన్నారు. పార్లమెంటు నియోజకవర్గానికి 100 కోట్లతో పివిఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తానని అన్నారు 14 కోట్లతో కళ్యాణ మండపం ఏర్పాటు చేస్తామన్నారు కెసిఆర్ కృషి ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. 100 రోజుల పాలనలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ఏమి లేదని ఆయన ఆరోపించారు. కొందరు కాంగ్రెస్ బిజెపి నాయకులు బిఆర్ఎస్ పార్టీని దెబ్బ తీయడానికి కావాలనీ కుట్రలు చేస్తున్నారని అరోపించారు.

**.... బిజెపి కాంగ్రెస్ దొందు దొందే... మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి.**

రాష్ట్ర అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ బిజెపి దొందు దొందేనని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ వందరోజుల్లో అమలు చేస్తానని చెప్పిన పథకాలు ఏ ఒక్కటి కూడా అమలు చేయకపోవడంతో పాటు పరిపాలన పక్కకు పెట్టి వ్యక్తిగత దూషణలు ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి పోరాటాలు, అవరోధాలు అడ్డంకులు ఎప్పటినుండో అలవాటు ఉందని తాటాకు చప్పులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏ ఒక్క పోరాటం, ఉద్యమంలో పాల్గొని వారు సైతం నేడు ఇష్టం వచ్చినట్లు తమ పార్టీ నాయకులు కార్యకర్తలపై మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకట రామ్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకుడు దేవేందర్ రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, కంటరెడ్డి తిరుపతిరెడ్డి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, ఎంపీపీ బిక్షపతి సరాఫ్ శ్యామ్ అనిల్ కుమార్. చింతల యాదగిరి. మాజీ సర్పంచ్ లు మైలారం శ్యామ్ సుభాష్ నాయక్ ఉమా మహేష్ మల్లేశం నర్సాగౌడ్ మార్కు దత్తు చింతల ఏసుపాల్. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బేయర్ మొక్కజోన్నరైతుల ఆర్థిక ఎదుగుదల

## –జిల్లా మెనేజర్ విక్రమ్‌రెడ్డి



కోహెడ మేజర్ న్యూస్ :రైతుల ఆర్థిక ఎదుగుదలకు బేయర్ కంపెనీ మొక్కజోన్న పంట సహాకరిస్తుందని జిల్లా మెనేజర్ విక్రమ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రైతుల మొక్కజోన్న పంటల వద్ద క్షేత్రస్థాయి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేయర్ కొత్తరకం హైబ్రీడ్ డీకెసీ 9217 చీడపీడలకు, తెగుళ్ళకు, గాలివానలకు పడిపోకుండా ప్రతికూల పరిస్థితులను తట్టుకుంటుందన్నారు. అలాగే రైతులకు అధిక దిగుబడులను ఇస్తుందని సూచించారు. రైతులు ఆర్థిక ఎదుగుదలకు సరైన మొక్కజోన్న విత్తనాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ పి.చొక్కరావు, జి.వేణుగోపాల్, సూపర్‌వైజర్ సంపత్, కంపెనీ మండల ప్రతినిధి సంతోష్‌కుమార్, రమేష్, శ్రీకాంత్, బాబు, సంజీవ్, ఆత్మకూరి రాజ్‌కుమార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



మునిపల్లి : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 150 బీఆర్ఎస్ నాయకులు ఆదివారం నాడు బీజేపీ మండల అధ్యక్షుడు ఉపేందర్ ఆధ్వర్యంలో జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బుదేరా చౌరస్తాలో బీజేపీ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. తన గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పార్టీ శ్రేణులకు బీబీపాటిల్ సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెపా తెలంగాణ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా కరణం వెంకట రవీందర్ ముదిరాజ్

## –శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు సబ్బండవర్గాలు




పెద్ద శంకరం పేట, మేజర్ న్యూస్ : ఇటీవల హైదరాబాద్ లోని మెపా కేంద్ర కార్యాలయంలో జరిగిన మెపా (ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సంగారెడ్డి జిల్లా, పఠాన్ చెరువు కు చెందిన కరణం వెంకట రవీందర్ ముదిరాజ్ ను మెపా తెలంగాణ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా నియమిస్తూ మేపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు డా.బోయినీ జగన్ మోహన్ ముదిరాజ్ లు నియామక పత్రాన్ని అందజేశారు. గతంలో రవీందర్ పెద్ద శంకరం పేట లో ఎల్ ఎఫ్ ఎల్ హెడ్ మాస్టర్ గా పని చేశారు. ఈ సందర్భం గా రవీందర్ ముదిరాజ్ కు అయన అభిమానులు, ముదిరాజ్ పెద్దలు, తదితరులు కులాలకు, సంఘాలకు అతీతంగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా నరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ... జాతి అభివృద్ధి ఐక్యత కోసం అందరినీ కలుపుకుని ముందుకు వెళతామని అలాగే ముదిరాజ్ ల రిజర్వేషన్ సాధన కోసం కలిసి కట్టుగా కృషి చేస్తానని, అందుకోసం ఐక్య ఉద్యమాలు చేస్తాము అని అన్నారు.మెపా అభివృద్ధి కోసం అలాగే ముదిరాజ్ జాతి ఐక్యత కోసం సంగారెడ్డి జిల్లాలో కలిసి ముందుకు వెళతాను అన్నారు. నాపై నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర కమిటీ సభ్యులకు,రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ , ప్రధాన కార్యదర్శి సంజీవన్ కుమార్,గౌరవ అధ్యక్షులు డా. జగన్ మోహన్ ముదిరాజ్ లతో పాటు అన్ని జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు, వివిధ మండలాల,గ్రామాల మెపా బాధ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ఉద్యమ కారున్ని పరామర్శించిన : ప్రొపేసర్ కోదండరాం



జహీరాబాద్ మేజర్ న్యూస్ : ఇటీవల తుంటి కీలు మార్పిడి అపరేషన్ చేయించుకోన్న తెలంగాణ విద్యుత్ జేఏసీ నాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు ప్రశాంత్ ను తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం పరామర్శించారు. అనంతరం ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆధైర్య పడోద్దని పేర్కొన్నారు.

# న్యాయం కోసం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కలిసిన మాజీ ఉప సర్పంచ్.



రామాయంపేట మేజర్ న్యూస్ : గత మూడు రోజుల క్రితం రోడ్డు విషయంలో దళిత నాయకుడిపై జరిగిన దాడిలో న్యాయం కోసం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్యను తన స్వగృహంలో నిజాంపేట గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ కోమ్మట బాబు కలిశారు. ఈ సందర్భంగా నిజాంపేటకు చెందిన దళితుడైన నిజాంపేట గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ కొమ్మాట బాబుకు ప్రవేట్ వెంచర్ యాజమానికి మధ్య రోడ్డు విషయంలో నాపై దాడిలో తనకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై ఆయన సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తానని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహనాడు పొలిట్ బ్యూరో చైర్మన్ రాక్యం శ్రీరాములు, గర్శుల సుదాకర్, బండారి ఎల్లం, జాల పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు..



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను అందంగా అలంకరించి డప్పు చప్పుల మధ్య అమ్మవారికి సమర్పించారు.

# బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడిగా మాతంగి తిరుపతి



బెజ్జంకి,సూర్య న్యూస్: బీఎస్పీ అసెంబ్లీ ముఖ్య కార్యకర్తల సమావేశం మానకొండూర్ లో ఆదివారం నిర్వహించగా.బీఎస్పీ పార్టీ మానకొండూర్ అసెంబ్లీ అధ్యక్షుడిగా మండల పరిధిలోని రేగులపల్లి గ్రామానికి చెందిన మాతంగి తిరుపతిని నియమించినట్టు బిఎస్పి జిల్లా అధ్యక్షుడు దొడ్డె శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.తిరుపతి మాట్లాడుతూ తను సుమారు 18 సంవత్సరాల నుండి బీఎస్పీ పార్టీలో పనిచేస్తున్నానని క్రమశిక్షణతో పనిచేసిన నాకు పార్టీ తగిన గుర్తింపు ఇచ్చిందన్నారు.తన నియామకానికి కృషి చేసిన జిల్లా,మండల నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలి

### మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, బిఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజులలో 6 గ్యారంటీలలో భాగంగా. మహిళలకు 2500 పెన్షన్ రైతులకు రైతుబంధు, రుణమాఫీ, కళ్యాణ లక్ష్మికి తులం బంగారం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఫేక్ వార్తలతో ప్రజలను నట్టేట ముంచుతుందన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మండుటెండల్లో సైతం 24 గంటల కరెంటును రైతులకు కాళేశ్వరం కాలువల ద్వారా పంట సాగుకు నీరునందించామన్నారు. బిజెపి పార్టీ 10 సంవత్సరాల పాలనలో తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ మంజూరు చేయకపోవడం రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం సహకరించలేదన్నారు. తెలంగాణకు రైతులకు మోటార్లకు మీటర్లు బిగించవద్దని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షాన నిలబడితే బిజెపి ప్రభుత్వం 30 వేల కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్రాన్ని రాకుండా నరేంద్ర మోడీ ఆపివేశారన్నారు. రాముని పేరుతో రాజకీయం చేయడం బిజెపి పార్టీకే సాధ్యమవుతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ బిజెపి పార్టీలు చేసింది ఏమీ లేదన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు గమనించాలని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ బిజెపి పార్టీ అభ్యర్థులకు ఓటు వేస్తారా లేదా
తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన బిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తారా ప్రజల తేల్చుకోవాలన్నారు. మెదక్ ఎంపీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వెంకట్రాంరెడ్డి ఏడు సంవత్సరాలు కలెక్టర్ గా సేవలందించిన ఆయన ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు అండగా ఉన్నారు.నిరుపేద విద్యార్థులకోసం పివిఆర్ ట్రస్టు ద్వారా 100కోట్లతో నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్య కొరకై సేవలందిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ బిజెపి పార్టీల మాటలకు నమ్మి మోసపోవద్దని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మళ్లీ అభివృద్ధి పథంలో ముందు కు తీసుకెళ్తామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని కారు గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలుపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, అసెంబ్లీ ఇన్చార్జ్ కంఠ రెడ్డి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ అందే ఇందిరా కొండల్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు అందే కొండల్ రెడ్డి,బాపురెడ్డి, ఎంపీటీసీలు బాల్రెడ్డి,సురేష్, కో ఆప్షన్ సభ్యులు గౌస్, అబ్దుల్ అజీజ్, బిఆర్ఎస్ నాయకులు నాగరాజు,రంజిత్ గౌడ్,మావురం రాజు,బీజ్జా సంపత్, రెడ్డి శెట్టి రవీందర్,వై వెంకటేశం,చింతల స్వామి,ఆకుల మహేందర్,నాయిని లక్ష్మణ్,మహేష్, ఎల్లం యాదవ్,బాల్రెడ్డి,దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బేతెస్డ పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరం అధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం

### అపురూపమైన స్పందన 100 కు పైన రక్తదానం చేసిన దాతలు డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ నాల్కల్ మండలంలోని బేతెస్డ పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరం రేజింతల్ శివారులో గల క్రీస్తు పురం పులిలోంక బెతేస్డ ప్రార్థన మందిరం అధ్వర్యంలో నిర్వహించిన అదివారం ఈస్టర్ పండుగ సందర్భంగా మెగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని ప్రజలు మరియు బెతిస్తా కుటుంబ సభ్యులు 100కు పైగా రక్తదానం ఇవ్వడం జరిగిందని డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్ తెలిపారు ముందుగా జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ డెంట్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ చంద్రశేఖర్ సిబ్బంది బ్లడ్ డొనేషన్ కౌన్సిలర్ విజయకుమార్ మరియు బెతిస్తా ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్ రాయికోడ్ మండలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎనయ్య ఈ యొక్క మెగా రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు రక్తం డొనేషన్ చేసిన వారికి సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి మంచి రక్తదానము మరియు కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం చాలా సంతోషకరమైనదని డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ గారికి అభినందించారు ఈయొక్క కార్యక్రమంలో బెతిస్తా కుటుంబ సభ్యులు మరియు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### –రూరల్ సిఐ శ్రీను




సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రూరల్ సిఐ శ్రీను అన్నారు. శనివారం రాత్రి సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇర్కోడ్ గ్రామంలో ఆయన ఆద్వర్యంలో పోలీసు కళాబృందం తో ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన, రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి తో కలసి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశ పెట్టిన సీ–విజిల్ యాప్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నియమాలను ఎవరు ఉల్లంఘించిన వెంటనే వీడియోలు, ఫోటోలు, తీసి యాప్ లో అప్లోడ్ చేస్తే ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకుంటారన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా కలిగి ఉన్నా, విక్రయించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం పలు అంశాలపై ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు బాలు, రాజు, రవీందర్, తిరుమల, జిల్లా సాంస్కృతిక సారధి బృందం సభ్యులు రాజేష్, భాస్కర్, యాదగిరి, నర్సింలు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## బేయర్ మొక్కజొన్నరైతుల ఆర్థిక ఎదుగుదల

### –జిల్లా మెనేజర్ విక్రమ్‌రెడ్డి



కోహెడ మేజర్ న్యూస్ :రైతుల ఆర్థిక ఎదుగుదలకు బేయర్ కంపెనీ మొక్కజొన్న పంట సహకరిస్తుందని జిల్లా మెనేజర్ విక్రమ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రైతుల మొక్కజొన్న పంటల వద్ద క్షేత్రస్థాయి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేయర్ కొత్తరకం హైబ్రీడ్ డీకేసీ 9217 చీడపీడలకు, తెగుళ్ళకు, గాలివానలకు పడిపోకుండా ప్రతికూల పరిస్థితులను తట్టుకుంటుందన్నారు. అలాగే రైతులకు అధిక దిగుబడులను ఇస్తుందని సూచించారు. రైతులు ఆర్థిక ఎదుగుదలకు సరైన మొక్కజొన్న విత్తనాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ పి.చొక్కరావు, జి.వేణుగోపాల్, సూపర్‌వైజర్ సంపత్, కంపెనీ మండల ప్రతినిధి సంతోష్‌కుమార్, రమేష్, శ్రీకాంత్, బాబు, సంజీవ్, ఆత్మకూరి రాజ్‌కుమార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన చిట్టిబాబు

అందోల్ మేజర్ న్యూస్ : హిందూ ముస్లిం సోదర భావానికి ప్రతీకైన పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు కౌన్సిలర్ చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆదివారం మదీనా మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఉపవాస దీక్షలు విరమించారు. అనంతరం స్వయంగా ముస్లిం సోదరులకు భోజనం వడ్డించి, కలిసి భోజనం చేశారు. మైనార్టీ నాయకులు ముబీన్ భాయ్అ,రిఫ్ భాయ్ ముజీబ్, అత్తర్, అబ్బాస్ భాయ్ అగ్బర్ భాయ్ జబ్బార్ భాయ్ మోమిన్ బాయ్ బాబా భాయ్ నసీర్ భాయ్ మాబుద్ భాయ్ ఖాన్సబ్ మాజిద్ భాయ్ అడ్డు భాయ్ అజర్ భాయ్ అలాగే డాకూరి రఘు అరుణ్ తేజ గౌడ్లు పాల్గొన్నారు.



# మరో అవకాశం.. యువతే కీలకం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధంతో సమానమని, ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఎంతో కీలకమని, ముఖ్యంగా యువత ఓటరుగా నమోదు అయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నామని బిక్షపతి యాదవ్ అన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని బండారి లేఔట్ లో లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత ఎన్రోల్మెంట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండర్ చైర్మన్ బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లుగా ఓటు హక్కు అనేది ప్రతి సామాన్యుడి చేతిలో వజ్రాయుధం. ఈ ఓటు హక్కు ద్వారానే ప్రతి సామాన్యుడు కూడా రాజాధికారంలో పాలు పంచుకోవాలి కానీ ప్రస్తుతం ప్రతి ఎలక్షన్స్ లోనూ ఓటింగ్ సరళి అనేది ప్రతి నియోజకవర్గంలో కూడా చాలా తక్కువ శాతం నమోదవుతుందని అన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా అధికారం ఉన్నదని విర్రవీగే ప్రతి నాయకుడికి ఓటర్ తన ఓటు హక్కుతోనే సమాధానం చెప్తూ ఉంటారని, ఓటింగ్ గురించి ఓటర్ అవగాహన సదస్సులు నిర్వహించాల్సిన స్థానిక ప్రభుత్వాలు దాన్ని విస్మరించడం ద్వారానే ఓటింగ్ శాతం అనేది తక్కువగా నమోదు అవుతుందని అన్నారు. దీన్ని దృఎష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడం ద్వారా రాజ్యాంగబద్ధంగా లభించే ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవకాశం కలుగుతుంది అనే ఉద్దేశంతో ఈరోజు ఉచిత ఓటర్ ఎన్రోల్మెంట్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సంబంధిత డాక్యుమెంట్లు తీసుకువచ్చిన ప్రజలకు వెంటనే ఆన్లైన్లో ఓటర్ ఎన్రోల్మెంట్ పూర్తి చేసి వారికి అక్నొలెడ్జిమెంట్ నెంబర్ను కూడా అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సతీష్, శివ, సచిన్ మాలిక్, నరసింహారెడ్డి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బీరప్ప స్వామి కామరాతి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం, బీరప్ప నగర్ శ్రీ బీరప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఆదివారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం. ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో వచ్చేనెల 15వ తారీఖున జరిగే శ్రీ బీరప్ప స్వామి కామరాతి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరుకావాలని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం. ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ లను దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.

# కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికల ప్రవాహం





నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి చేరికల ప్రవాహం కొనసాగుతుంది. చేరికలను ఆహ్వానించాలని హస్తం పార్టీ నాయకత్వం నిర్ణయించడంతో ఇతర పార్టీలకు చెందిన నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుం టున్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 33 డివిజన్ బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఎం శివ నాగరాజు యాదవ్, బిఆర్ఎస్ 28వ వార్డు ప్రెసిడెంట్ ఎక్స్ వర్డ్ మెంబర్ ఏ రాములు యాదవ్, 12 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు, బిఆర్ఎస్ నాయకులు ముప్పు బిక్షపతి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కెసిఆర్ అవినీతి పాలన అరచకవు రాజకీయం నుండి వెనుతిరిగి బిఆర్ఎస్ పార్టీ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిస్వర్థ సేవ, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున ఎన్నో అభివృఎద్ధి పనులు చూసి కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీలో చెరటం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కజకిస్థాన్ గౌరవ కాన్సుల్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ కు 'మెడల్ ఆఫ్ హానర్' ప్రదానం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ అయిన డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్‌కు ప్రతిష్టాత్మకమైన 'మెడల్ ఆఫ్ ఆనర్ 2024'ను ప్రదానం చేశారు. చెన్నైలోని ఐటీసీ గ్రాండ్ చోళాలో జరిగిన వేడుకలో తమిళనాడు గవర్నర్ తిరు ఆర్‌ఎన్ రవి అందించారు. కజకిస్తాన్, భారతదేశం మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, పర్యాటకం, కళలు, సంస్కృఎతిని పెంపొందించడంలో ఆయన చేసిన కృఎషికి గుర్తింపుగా ఈ పతకాన్ని అందజేశారు. రెండు దేశాల మధ్య పరస్పర అవగాహన, సహకారం పెంపొందించడంలో ఆయన అంకితభావం, నిబద్ధత తిరుగులేనిది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సంబంధాలను బలోపేతం చేయడంలో ఎంతగానో కృఎషి చేశారు. హానరరీ కాన్సులర్ కార్ప్స్ డిప్లొమాటిక్ – ఇండియా (హెచ్‌సీసీడీ – ఇండియా) 1995లో స్థాపించబడింది. ఇది దేశ, విదేశాలలో గౌరవ కాన్సులర్ అధికారుల మధ్య పరస్పర అవగాహన, బలోపేతం లక్ష్యంగా పని చేస్తుంది. సమాచారం, ఆలోచనల మార్పిడి ద్వారా అంతర్జాతీయ సంబంధాలలో గౌరవ కాన్సుల్స్ జనరల్, గౌరవ కాన్సుల్స్ పాత్రను మెరుగుపరచడానికి ఈ సంస్థ ప్రయత్నిస్తుంది. ఈ కార్యక్రమంలో హెచ్‌సీసీడీ ప్రెసిడెంట్ కేఎల్ గంజు, సెక్రటరీ పురుషోత్తం భగేరియా తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకు పోతున్న బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రత్యర్థులు అందరికన్నా ముందుగానే ప్రచారం చేపట్టిన ఆయన ప్రజా ఆశీర్వాద యాత్ర పేరుతో ప్రజలతో మమేకమవుతున్నారు. యాత్రలో భాగంగా ఆదివారం అయన పరిగి నియోజకవర్గం లోని మొహమ్మదాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. మొహమ్మదాబాద్, కొలింపల్లి, కాచిన్ పల్లి, మొకర్లబాద్, చౌదర్ పల్లి, బోరింగ్ తండా గ్రామాల్లో యాత్ర నిర్వహించిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి స్థానికులతో ముచ్చటించారు. తాను లోక్ సభ సభ్యుడిగా చేసిన అభివృఎద్ధిని గ్రామస్తులకు గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి తన గెలిపించడం ద్వారా నియోజకవర్గంలోని సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. దేశం మొత్తం నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మరోసారి కోరుకుంటుందని ఆయన వివరించారు. బిజెపి పాలనలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను కొండా విశ్వేశ్వర్ రెడ్డి వారికి వివరించారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని పలువురు బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ గుడిలో హుండీల లెక్కింపు



సనత్‌నగర్, మేజర్‌న్యూస్ : బల్కంపేట ఎల్లమ్మ తల్లి గుడిలో హుండీల ద్వారా రూ.40,01,324/- ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ కుంట నాగరాజు తెలియ చేసారు. నోట్ల రూపం లో రూ.38,12,468 రాగా, నాణేల రూపేణ రూ.1,08,308 వచ్చింది. అన్నదాన హుండీ ద్వారా రూ.80,548 వచ్చింది. ఈ – హుండీ ద్వారా రూ.3,45,501 వచ్చింది. యూ యస్ డాలర్లు 56, కెనడా డాలర్లు 7, యూ కే పౌండ్స్ 20, ఆస్ట్రేలియా డాలర్లు 5, మలేషియా రింగిట్స్ 1, ఖతార్ రియల్స్ 5 ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మ కర్తల మండలి అధ్యక్షుడు కొత్తపల్లి సాయి బాబా గౌడ్, పాలక మండలి సభ్యులు కూతురు నరసింహ, ఏ ప్రభు గౌడ్, ఏ పుష్ప లత, సురేష్ గౌడ్ మరియు దేవస్థానం సిబ్బంది, యింకా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీదేవి ఈ కార్య క్రమాలు పర్యవేక్షించారు.

# ప్రభుత్వ భూములపై ప్రశ్నిస్తే కేసులు పెడతామని బెదిరిస్తారా...?

- ఫిరంగినాలాను రక్షించాలని ఫిర్యాదు చేసిన వారిపై ప్రత్యేక్షంగా బెదిరింపులు
- క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందని ప్రశ్నించిన మీడియా ప్రతినిధులను హెచ్చరిస్తున్న అధికారులు
- ప్రజా సమస్యలపై అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తాం



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మార్చ్ 31) : ప్రభుత్వ భూములు, చెరువులు, కాలువలు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిని పరిరక్షించాలని ప్రశ్నించిన వారిపై కే సులు పెడతామని శంషాబాద్ మండల అధికారులు స్వయానా తహసీల్దార్ ఫిర్యిరుదు చేసిన వారిపై, ప్రశ్నించిన వారిపై కేసులు పెడతామని బెదిరింపులకు దిగడం గమనార్హం. మొన్న శంషాబాద్ మండల పరిధిలోని చూదర్‌గూడ గ్రామంలో గత వైభవ చరిత్రగల ఫిరంగి నాలాను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపార దుండగులు నాలాను పూర్తిగా పూర్చేసి కబ్జాచేసి తమ యొక్క కంపెనీలకు దారులు నిర్మించుకుంటున్నారనీ.. దీనివల్ల ఫిరంగి నాలా పూర్తిగా కనుమరుగై చూదర్‌గూడ గ్రామాని చెందిన పెద్దచెరువుకు పూర్తిగా నీటి ప్రవాహం నిలిచిపోయి చెరువుకూడా పూర్తిగా నీరులేక ఎండిపోయి కనుమరుగైయే అవకాశముంద నీ.. తద్వారా చూదర్‌గూడ గ్రామానికి పూర్తిగా నీటి ఎద్దడి ఎర్పడే పరిస్థితి వుందని చౌదర్‌గూడ గ్రామస్తులు, సీపీఎం పార్టీ నాయులు కలిసి అన్యాక్రాం అవుతున్న ఫిరంగినాలాను పరిశీలించి దీనిని వెంటనే ఆపాలని సదరు కబ్జాదాలుపై ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సంబందిత నీటిపారుదల అధికారులకు, మండల తహసీల్దారుకు వారు వివిద మాద్యమాల రూపంలో రాతపూర్వకంగా ఫిర్యాదులు చేశారు. ఇంత జరుగుతున్న ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు స్పందించకపోగా... ఫిర్యాదు చేసిన వారిపై, ఈ విషయంపై ప్రశ్నించిన మీడియా ప్రతినిధులపై, తమ సిబ్బందితో బయటికి తోసేస్తూ మీపై కేసులు పెతామని తహసీల్దారు బెదింపు చర్యలకు దిగడం హెచ్చరించడం దేనికి సంకేతమో వారే తెలుపాలి. ఫిరంగినాలాపై ఇంత జరుగుతున్న తహసీల్దారు సంఘటనా స్థలానికి వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించక పోవడం ఆశ్చర్యయార్థంగా వున్నది...? ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులే ఇలా ప్రవర్తిస్తే వ్యవస్థ ఎమౌతుందని ప్రజలు అనుకుంటున్నారు. ఎన్నికల నియామళి ప్రకారం నా అనుమతి లేకుండ మా కార్యాలయానికి ఎలా వస్తరని మీపై కేసులు నమోదు చుయిస్తామని సదరు ఫిర్యాదుదారులపై బెదిరింపులకు దిగడం ఎంటని వారు ప్రశించారు. భూ కబ్జాదాలను వదిలేసి మాపై కేసులు పెడతామని బెదించడం ఎమిటని ప్రశ్నించారు. ఇలాంటి అధికారులు మకొద్దని ఇలాంటి వారి వల్ల శంషాబాద్‌లో ప్రభుత్వ భూములకు రక్షణ వుండదని ఎమ్మార్వో కార్యలయం ముందు బైఠాయించి కొంతసేపు ధర్యాకు దిగడం అలోచించాల్సిన విషయం. సదరు తహసీల్దారుపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసామని నినాదాలు చేయడం జరిగింది. ఇప్పటికూనా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్పందించి శంషాబాద్‌లో ప్రభుత్వ భూములను జలవనరులను, కుంటలను కపాడాలని విన్నవించారు. లేదంటే ఈ వనరులన్నీ కగితాలకే పరిమితమైయే దుర్బర పరిస్థితి ఏర్పడుతుందని ఫిర్యాదుదారులు అంటున్నారు.




శంషాబాద్ సీపీఎం మండల కార్యదర్శి నీరటి మల్లేష్ ఈ విషయంపై మాట్లాడతు... ప్రభుత్వ భూములకు రక్షకులుగా వుండాల్సిన అధికారులు కబ్జాదారులకు వత్తాసు పలికినట్లుందన్నారు. అన్యాక్రాంతమౌతుందని ఫిర్యాదు చేసిన వారిపై ప్రభుత్వ అధికారులే ప్రత్యేక్ష బెదింపు హెచ్చరికలు చేయడం ప్రజాత్వయంయలో అంతవరకు సమంజసమో ప్రజలు గమనించాలన్నారు. అధికారులు ప్రజలకోసం పనిచేస్తున్నారా...లేక ఇంకెవకోసమా...?అని ఆయన ఈసందర్భంగా ప్రశ్నించారు. అధికారుల తీరు మారకపోతే ప్రజా సమస్యలపై విచారణ చేయకపోతే సీపీఎం పార్టీ తరఫున జిల్తా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు.

# రంజాన్‌లో ఈతర్ సువాసనలు

### నూట ఇరువై ఆరు సంవత్సరాలుగా ఇతర్ విక్రయిస్తున్న శైలందర్ ప్రసాద్, సురేష్ కుమార్ కుటుంబం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్31):రంజాన్ మాసంలో ముస్లింలుఎక్కువగా ఈతర్ (అత్తరు)ను వినియోగిస్తుంటారు.నూట ఇరువై ఆరు సంవత్సరాలు గా ఇతర్ విక్రయిస్తున్న శైలందర్ ప్రసాద్, సురేష్ కుమార్ ల కుటుంబం నగరానికి సువాసనలు పంచుతోంది.రంజాన్ మాసంలో ఈతర్ ను ఇష్టపడని వారుండరు. ప్రస్తుతం ఈతర్ వినియోగంపై అన్ని వర్గాల వారు ఆసక్తి చూపిస్తున్నారు. ఇటీవల పండుగలు, పెళ్ళిళ్ల సీజన్ లో వీటి విక్రయాలు భారీగా జరుగుతున్నాయి. దీనిని బట్టి ఈతర్ ప్రాధాన్యత తెలుసుకోవచ్చు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఖనోజ్ లో ఈతర్ ఎక్కువగా తయారు అవుతుంది. ఇది ఎంతకాలం భద్రపరిస్తే అంత సువాసన వెదజల్లుతుంది. దర నిలువ ఉన్న కాలాన్ని బట్టి ఉంటుంది. నకిలీ ఈతర్ ను వాసన చూసి చెప్పేయొచ్చు. వీటిని తొలుత చేసిన కుప్పిలతో ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి రవాణా చేస్తారు.ప్రస్తుతం అల్యూమినియం పాత్రలో వినియోగించే వారు.ఇప్పుడు గాజు పాత్రలు మంచివే అయినా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలించే సమయంలో ధ్వంసమయ్యే అవకాశం ఉంది. అందుకనే తోలు లేదా అల్యూమినియం పాత్రల్లో ఎక్కువగా రవాణా చేస్తారు. కొందరికి ఈతర్ వాడకం తెలియడం లేదు. సమయం కాని సమయంలో ఒంటికి వస్తే ఆనారోగ్యాల బారిన పడతారు. వేసవి కాలంలో ఖస్, ఇత్రిఫిల్ సువాసనను ఇస్తూ చల్లదనాన్ని అందిస్తాయి. చలి. వర్షాకాలాల్లో సమామాతుల్, అంబర్, హిన్, జాఫ్రాన్, మిష్, దహనుల్ ఊద్ వంటి ఈతర్లు వాడాలి. ఇవి వెచ్చదనాన్నిస్తాయి.::ఈతర్ లో అనేక రకాలున్నాయి.::వాటిలో జన్నతుల్ ఫిర్ దౌస్ , పహడిపూల్, హరా గులాబ్, అరుస, నౌషాద్,సమామాతుల్, అంబర్, హి, జాఫ్రాన్, మష్, దహనుల్ ఊద్, కచ్చికలి, మొగ్రా ముఖ్యమైనవి. కృత్రిమంగా తయారు చేసేవి ఎన్ని ఉన్నా అవి పెట్టిన మరుక్షణమే వాసన రాదు. అసలు సిసలైన ఈతర్ అంటే ఒకసారి పూసుకున్నాక రెండు, మూడు సార్లు దుస్తులు ఉతికినా దాని సువాసన తొందరగా పోదు.::నాణ్యతను బట్టి ధర::ఈతర్ ధర సువాసన, నాణ్యతను బట్టి చిన్నపాటి సీసాకు రూ యాభై నుంచి ఆపైనఉంటుంది.నాణ్యమైన ఇతర్లు రెండు వందల నుంచి ఇరువై వేలవరకు ఉంటుంది గుళజార్హౌస్ సమీపంలో హైదరాబాద్ పెర్ఫ్యూమ్మర్స్‌యజమానూలు శైలందర్ ప్రసాద్, సురేష్ కుమార్ ల కుటుంబం 1896లో పురం దాసజీ ఇతర్ విక్రయలు ప్రారంభించిగా ఆ తర్వాత వారి కుమారులు రంచోర్ దాస్, సురేందర్ ప్రసాద్ లు ఇతర్ విక్రయించగా ప్రస్తుతంశైలందర్ ప్రసాద్, సురేష్ కుమార్ ల కుటుంబం నగరానికి సువాసనలునూట ఇరువై ఆరు సంవత్సరాలుగా ఈతర్. తయారు చేస్తూ షాపులో విక్రయిస్తుండడమే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారు.నాణ్యమైన ఈతర్ తయారు చేస్తుండడంతో వీరి పేరు ప్రపంచ ఇతర్ ప్రముఖు లా జాబితాలో ఉన్నారు. హైదరాబాద్ లో వీరి వద్ద నాణ్యమైన ఇతర్ లభిస్తుందని ఆ పుస్తకంలో నమోదై ఉంది.

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 31) : శంషాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర డైరీ డెవలెప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను శేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రమేష్, నర్కుడ ఎంపీటీసీ అశోక్, బంగారం కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గణేష్ నాయక్, బషీర్, కొమురయ్య, సిహెచ్ శేఖర్ యాదవ్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రవి నాయక్, శ్రీను నాయక్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రవి నాయక్, శ్రీను నాయక్, దేవేందర్, రాకేష్, సత్యం, సంజు, మహేష్ యాదవ్, శ్రీరాములు, నాగేష్, కిరణ్, సిద్దు, విజయ్, రఘు, శివ యాదవ్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.



# దెబ్బడగూడలో ఘనంగా ఈదమ్మ బోనాలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన తీగల అనితారెడ్డి, తీగల కృష్ణారెడ్డి, ఏనుగు జంగారెడ్డి కుటుంబ సభ్యులు





కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 31): మండలంలోని దెబ్బడగూడ గ్రామంలో ఆదివారం ఈదమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారి ఆకాంక్షించినట్లు తెలిపారు.

# చల్లా నర్సింహారెడ్డికి సన్మానం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 31): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డికి ప్రభుత్వం అర్బన్ ఫైనాన్స్ మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమించింది. ఈ సందర్భంగా ఆదివారం రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి విస్లావత్ ఆంజనేయులు,మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, నాయకులు కె.మోహన్ నాయక్, జానియా నాయక్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మాంచి శుభాకాంక్షలు తెలిపారు.

# అనుమానాస్పందంతో ఓ వ్యక్తి మృతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 31) ః అనుమానాస్పదంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై ప్రదీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... కొత్తూర్ మండలం ఇన్మూల్ నర్వ గ్రామానికి చెందిన అబ్దుల్ షేక్ మహ్మద్(50) బొమ్మలు అమ్ముకుంటూ జీవిస్తున్నాడు. గత ఐదేళ్ల క్రితం మహమ్మద్ భార్య చనిపోవడంతో షాద్‌నగర్ జేపీ దర్గా వద్ద భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత మూడేళ్ల నుండి మహమ్మద్ తన కుటుంబాన్ని వదిలి అదే గ్రామానికి చెందిన బీబీబేగం, రజియాబేగం, జియాగూడకు చెందిన ఖాదర్లతో కలిసి వివిధ జాతర్లలో బొమ్మలు అమ్ముకుంటూ వారితో కలిసి జీవిస్తున్నాడు. గత రెండు నెలల క్రితం మహమ్మద్ బీబీ బేగం, రజియాబేగం, ఖాదర్లతో కలిసి చేవెళ్లకు వచ్చారు. చేవెళ్లలోని సీపీఐ కాలనీలో ఇంటిని అద్దెకు తీసుకుని నివసిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం సమయంలో కల్లు, మద్యం సేవించి మహమ్మద్ తను అద్దెకు ఉంటున్న ఇంట్లోనే పడుకున్నాడు. రాత్రి 9ః30గంటల సమయంలో అద్దెకు ఉంటున్న ఇంటి వెనుకాల మహమ్మద్ మృతదేహం ముక్కులో నుంచి రక్తస్రావం జరిగి దుప్పటితో చుట్టి ఉంది. చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను కలిసిన బిఎంఎస్ జిల్లా నాయకులు



పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; ఆదివారం నాడు హైదరాబాదులో నూతనంగా ఎన్నికైన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచంద్రను బి.ఎం.ఎస్ సంగారెడ్డి జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.జిల్లాలో ఎం.ఆర్.ఎఫ్, అంకెనపల్లి ఓ.డి.ఎఫ్, బి.హెచ్.ఈ.ఎల్, బీ.డీ.ఎల్, మహేంద్ర తదితర పరిశ్రమలను సందర్శించలని కోరారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తయిన తర్వాత జిల్లా పర్యటనకు వచ్చి భారీ పరిశ్రమలను సందర్శిస్తానని,కార్మికుల స్థితిగతులను ఎస్సీ,నిరుపేద కార్మికులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి తెలిపారు. బి.ఎం.ఎస్ జిల్లా నాయకులు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను కలిసిన సందర్భంలో వారు కార్మికులకు సంబంధించిన సమస్యలను సవివరంగా అడిగి తెలుసుకున్నారు అని సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను కలిసిన వారిలో బి.ఎం.ఎస్ రాష్ట్ర నాయకులు బి. రవీంద్రనాథ్ వర్మ,ఉపాధ్యక్షులు ఏ. ప్రదీప్ కుమార్,అధ్యక్షులు నరసింహారెడ్డి,ఎం.ఆర్.ఎఫ్, అంకెన్ పల్లి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపిన వ్యక్తులపై కేసు నమోదు





రాయపోల్ మేజర్ న్యూస్: రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామ శివారులోని పెద్ద గుట్ట సమీపంలో అడవిలో గుప్త నిధులకోసం త్రవ్వకాలు జరిపిన ఆరుగురు వ్యక్తులు రాంసాగర్ గ్రామానికి చెందిన ఎరుకల కిష్టయ్య, ఎరుకల రామచంద్రం, గజ్వేల్ మండలం ధర్మారెడ్డిపల్లికి చెందిన సుంచు పోచయ్య, వస్కుల మహంకాళి, స్వామి, గజ్వేల్ లో నివాసం ఉండే నరేందర్ అనే వ్యక్తులపై కేస్ నమోదు. నరేందర్ గజ్వేల్ లో బట్టల వ్యాపారం చేస్తున్నాడు. అదే క్రమంలో అతనికి పోచయ్య, కిష్టయ్యలతో పరిచయం ఏర్పడింది. కిష్టయ్యకు అడవిలో వేటకు వెళ్లే అలవాటు ఉంది. తాను వేటకు వెళ్ళినప్పుడు పెద్దగుట్ట సమీపంలో ఒకచోట రాళ్లు ఒక క్రమపద్ధతిలో పేర్చి ఉండడం గమనించి, ఇక్కడ త్రవ్వితే ఏదైనా దొరికే అవకాశం ఉందని భావించి, అదే విషయం పోచయ్య, నరేందర్ లకి చెప్పగా వారు ముగ్గురు రామచంద్రం, స్వామి, మహంకాళిలను తమతో కలుపుకొని, ఆ రాళ్లు ఉన్న ప్రదేశానికి వెళ్లి గత కొద్దిరోజులుగా త్రవ్వకాలు జరుపుతుండగా గమనించిన గ్రామస్థులు వెంటనే రాయపోల్ పోలీస్ లకు సమాచారం ఇవ్వగా, ఆ సమాచారం మేరకు పోలీసులు కేస్ నమోదు చేసి, గుప్త నిధులకోసం త్రవ్వకాలు జరిపిన ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తామని ఎస్సై రఘుపతి తెలిపారు.

## తాడిదాంపల్లి టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ చేసిన ఎస్సై శ్రీకాంత్

## కారు డ్రైవర్లకు బైకు డ్రైవర్లకు పలు సూచనలు ఇచ్చిన ఎస్ఐ



పుల్కల్ మేజర్ న్యూస్: ఆదివారం సాయంత్రం పుల్కల్ పోలీస్ స్టేషన్ పరిధిలో థార్దాన్ పల్లి టోల్ ప్లాజా వద్ద పుల్కల్ ఎస్సై మరియు వారి సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టి హెల్మెట్ ధరించని 30 మంది వాహనదారులకు, మరియు సీట్ బెల్ట్ ధరించని 25 మంది కారు డ్రైవర్లకు చలానాలు విధించడం జరిగింది. ప్రజలకు పోలీసు వారి సూచనలు పాటించవలసిందిగా ద్విచక్ర వాహనదారులు ఖచ్చితముగా హెల్మెట్ ధరించాలని మరియు కారు డ్రైవర్లు సీట్ బెల్టు ధరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు సీట్ బెల్ట్ హెల్మెట్ ఉండడం వలన ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చు అని అన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని సురక్షితమైనటువంటి ప్రయాణం చేయవలసిందిగా వాహనదారులకు సూచనలు చేయడం జరిగింది.

## మండుటెండల్లో చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయ్

**అది కేసిఆర్ కట్టిన కాళేశ్వరం నీళ్లతోనే సాధ్యం అయింది**
**–మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు**



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: మండుటెండల్లో గ్రామాల్లో చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయంటే, అది కేసిఆర్ కట్టిన కాళేశ్వరం నీళ్లతోనే సాధ్యం అయిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండలం సీతారాం పల్లి, శంకర్ నగర్ లో జరిగిన పెద్దమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాకముందు ఈ ప్రాంతం ఎడారి గా ఉండేదని, తెలంగాణ వచ్చాక గోదారిలా మారిందని అన్నారు. పెద్దమ్మ దయ, దీవెన వాళ్ల రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో 12లక్షలతో ఆలయాన్ని అభివృద్ధి చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి, నాయకులు పంజా బాలయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



రామాయపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిదిలోని నస్కల్ గ్రామంలో ఒక ప్రవేట్ రైస్‌మిల్లు ఆదివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు. అనంతరం నిజాంపేట మండల కేంద్రంలో నూతనంగా డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరు కాలం కష్టపడి పని చేసి ధాన్యాన్ని సుర్పిడి చేయడానికి ఎంతో సులువుగా ఉంటుందన్నారు. ఆరు కాలం శ్రమించిన రైతున్నల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నంటే ఉంటుందని రైతుల సంక్షేమం కోసం రాష్ట ప్రభుత్వం రైస్‌మిల్లు ఏర్పాటు సహకరిస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదిర్శ పంజా మహేందర్, ఎంఎస్ఎస్ఓ మండల నాయకులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ మారుతి, నసీరోద్దీన్, ముత్యం రెడ్డి, సత్యనారయణరెడ్డి, దేమె యాదగిరి, నరేందర్, మహేష్, రమేష్, రవి, కిషన్, నాగరాజు, రవీందర్, సేనాపతి, వెంకటగౌడ్, లక్ష్మణ్ గౌడ్, లస్మాగౌడ్, సులేమన్, శ్రీకాంత్, కాకి రాజయ్య, మంగ్యా , బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





## 58 సంవత్సరాల వ్యక్తి అదృశ్యం మిస్సింగ్

**ఆచూకీ తెలిసినవారు పోలీస్ స్టేషన్‌లో తెలుపగలరు పుల్కల్ ఎస్సై శ్రీకాంత్**



పుల్కల్ మెజర్ న్యూస్; ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోని చక్రియాల గ్రామానికి చెందిన మద్దికుంట రాములు వయసు 58 సంవత్సరాలు కులము ఎస్సీ మాదిగ వృత్తి వ్యవసాయం శనివారం ఉదయం 6 గంటల నుండి కనబడుటలేదని అతని కుమారుడు మద్దికుంట యాదగిరి పుల్కల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఫిర్యాదు తీసుకున్న పోలీసులు మిస్సింగ్ కేస్ కింద నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు ఇట్టి వ్యక్తి ఎవరికైనా ఎక్కడైనా కనిపించిన ఎడల పుల్కల్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఫోన్ నెంబర్ 8712 6567 54.